మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతం

### జోగులాంబ గద్వాల కలెక్టర్ బి.యం సంతోష్

**గద్వాల టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి మూడవ విడత పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ ర్యాండమైజేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశామని, ఈనెల 17న ఎన్నికలు జరిగే జిల్లాలోని ఆలంపూర్, ఇటిక్యాల, మానవపాడు, ఉండవెల్లి, ఎర్రవల్లి మండలాల్లో మొత్తం 700 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఏకగ్రీవాల అనంతరం మిగిలిన 638 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 1,00,372 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణ విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్, ఈడియం శివ, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల నిర్వహణ పై ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్ సంతోష్


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

# రాష్ట్రంలో 56శాతం పాలమూరులో 65శాతం

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం
- 45ఏండ్ల రికార్డును తిరగరాశాం
- ప్రజలు మాపై ఉంచిన విశ్వాసానికి స్థానిక ఫలితాలే నిదర్శనం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్‌నగర్‌లో 7వ గ్యారంటీ అమలు ఫలితం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్15,ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన విశ్వాసం, వారి ఆశీస్సులే గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయానికి మూలకారణమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఇటీవల ముగిసిన స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ మరియు హన్వాడమండలాల్లో 65శాతంపైగా కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా,వార్డుసభ్యులుగా గెలుపొందడం ప్రజలస్పష్టమైన తీర్పుగా ఆయన అభివర్ణించారు.ఈసారి కాంగ్రెస్ పార్టీకి గణనీయంగా ఓట్లశాతం సీట్లశాతం పెరిగినట్లు తెలిపారు,ముఖ్యమంత్రి – మిగతా4లో..

## మూడో విడతకు
# సన్నద్ధం కావాలి


మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

- పోలింగ్ సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు చేయాలి
- పోలింగ్ బృందాలు పి.ఓ.,ఓ పి.ఓ లు, జోనల్ అధికారులు రిపోర్ట్ చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి
- మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలపై వెబెక్స్ సమావేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 15, ప్రభావార్త:** జిల్లాలో మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన విధంగా ఈనెల 17వ తేదీన జరిగే మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి. కాన్ఫరెన్స్ హాల్ నుండి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, అడ్డాకల్, మూసాపేట్ మండలాలజోనల్ అధికారులు,ఎం.పి.డి.ఓ.లు, తహశీల్దార్‌లు,మండల విద్యాధికారులతో పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ నిర్వహించి మూడో విడత ఎన్నికల నిర్వహణ పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ విడత ఎన్నికల పోలింగ్ ఈ నెల17కు ముందు రోజు నేడు ( డిసెంబర్ 16)డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లలో పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్‌లు పంపిణీకి క్రమ పద్ధతిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జోన్ వారిగా, రూట్ వారిగా గ్రామ పంచాయతీలకు పోలింగ్ సామాగ్రి పంపిణీకి సీటింగ్ ఏర్పాట్లు, కౌంటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను పి.ఓ., ఓ.పి.ఓ లను వార్డ్ లకు, పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ బృందాల జాబితా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని అన్నారు.జోనల్ అధికారులు,పి.ఓ.,ఓ.పి.ఓ.లు ఉదయం 9 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారుప్రత్యేకంగా హాజరు కౌంటర్ ను ఏర్పాటు చేసి వచ్చిన పోలింగ్ సిబ్బంది యొక్క హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు.మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరు కాని జోనల్ అధికారులు పి.ఓ.,ఓ.పి ఓ లు జాబితా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు సరిగ్గా చేసుకోవాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, .పి.ఓ లకు బ్యాలెట్ పేపర్ల తో పాటు ఫాం 9,పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్‌లు పంపిణీ చేయాలని అన్నారు.ఫాం 9 ప్రకారం సర్పంచ్, వార్డ్‌ల వారీగా గుర్తులు, నోటా బ్యాలెట్ పేపర్లు చెక్ చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్‌లు చేసుకుని సరిగ్గా ఉన్నాయని పి.ఓల వద్ద నుండి అక్నాలెడ్జిమెంట్ తీసుకోవాలని అన్నారుడిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో వెంటనే పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని,పోలింగ్ సామాగ్రి జనరల్,స్పెషల్ – మిగతా4లో..

## ప్రచారాలు,
# ర్యాలీలు నిషేధం

- పోలింగ్ పూర్తయ్యేవరకు సైలెంట్ పీరియడ్
- ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిర్వహించాలి
- ప్రతి ఒక్కరూ సహకరించాలి
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ సూచన



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్15,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు అడ్డాకుల, బాలానగర్, జడ్చర్ల, మూసాపేట, భూత్పూర్ మరియు నవాబ్‌పేట మండలాల్లో ఈనెల 17న ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. మూడో విడత ఎన్నికల నేపథ్యంలో 163 బీఎన్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా గుమికూడరాదని సూచించారు. సోమవారం సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని, ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధమని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు – మిగతా4లో..


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## గ్రామాభివృద్ధి
# కాంగ్రెస్‌తోనే సాధ్యం

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- నసరుల్లాబాద్ ప్రచారంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**జడ్చర్ల, డిసెంబర్15,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలంలోని నసురుల్లాబాద్ గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నిర్మల బాలస్వామికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. నసురుల్లాబాద్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ చైర్మన్ సంజీవ్ ముదిరాజ్, జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర



- రేపు మూడో విడుత పంచాయతీ ఎన్నికలు
- గ్రామాల్లో మూగబోయిన మైకులు,డీజేలు
- ఉమ్మడి పాలమూరులో 549 పంచాయతీలు
- మద్యం, డబ్బు పంపిణీపై అభ్యర్థుల ఫోకస్
- రేపు సాయంత్రం వరకు మద్యం దుకాణాలు బంద్
- ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 15,ప్రభాత వార్త :** పంచాయతీ ఎన్నికల చివరి విడత ప్రచారానికి సోమవారం సాయంత్రంతో తెరపడింది. సాయంత్రం 5గంటలతో మైకులు మూగబోయాయి. గడువు ముగియడంతో అభ్యర్థుల తరపున ముఖ్యనేతలు గ్రామాలను విస్తృతంగా పర్యటించారు.తమ పార్టీ మద్దతు పలికిన అభ్యర్థికి ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో చివరిరోజు ప్రతీఓటరును కలిసేలా ప్రయత్నాలు చేశారు.ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ముఖ్య నేతలు విస్తృతంగా ప్రచారం సాగించారు. సాయంత్రం 5గంటల తర్వాత ప్రచారం ఆగిపోనుండటంతో ప్రచార రథాలు, మైకులు, జెండాలను తొలగించారు. దీంతో గ్రామాల్లో మైకులు,డీజేలు మూగబోయాయి.

**మద్యం దుకాణాలు బంద్..**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో చివరి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో ఉన్న మద్యందుకాణాలను మూసివేశారు. సోమవారం సాయంత్రం 5గంటలకు మద్యం దుకాణాలు మూసివేసి పోటీ రోజు 17వ తేదీ సాయంత్రం 5గంటల వరకు మూసేసి ఉంటాయి. ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గంలో మండలకేంద్రాలు,గ్రామాల్లో మద్యం దుకాణాలు మూసి వేశారు. ఎవరైనా నింధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఎకైజ్స్,పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు.

**నగదు,మద్యం పంపిణీపై ఫోకస్..**

గ్రామం పంచాయతీ ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతున్నది. ఇప్పటికే మద్యం దావత్లు నడుస్తుండగా నేటి రాత్రి వరకు మద్యం పంపిణీ చేయనున్నారు. చాలామంది అభ్యర్థులు గ్రామాల్లో అక్కడక్కడ మద్యం డంప్లు చేసి పెట్టుకున్నట్లు గుసగులు వినిపిస్తున్నాయి. వార్డుల వారీగా వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మద్యం పంపిణీకి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు వినికిడి. కొన్ని చోట్ల నగదు పంపిణీకి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. రెండు రోజుల పాటు మద్యం జోరుగా ఏరులై పారనుంది. పంచాయతీ ఎన్నికల మూడో విడుతకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సోమవారం సాయంత్రం 5గంటల నుంచి ప్రచారానికి తెరపడగా, రేపుఉదయం 7గంటల నుంచి 1గంట వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. అదేరోజు మధ్యాహ్నం 2గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ కూడా నిర్వహించి సాయంత్రంలోగా ఫలితాలు వెల్లడించనున్నారు. ఈమేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మద్యం పంపిణీపై అధికారులు ప్రత్యేక నిఘా పెంచారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీల ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకున్నది. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను పెంచారు. రేపు ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో విద్యాశాఖ పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

**మూడో విడుత ఎన్నికలు జరిగే పంచాయితీల వివరాలు..**

| జిల్లా | గ్రామ పంచాయతీలు | ఎన్నికలు ఏకగ్రీవాలు | జరిగేవి |
|---|---|---|---|
| మహబూబ్‌గర్ | 133 | 07 | 126 |
| నాగర్‌కర్నూల్ | 151 | 04 | 147 |
| వనపర్తి | 87 | 06 | 81 |
| జోగులాంబ గద్వాల | 68 | 00 | 68 |
| నారాయణపేట | 110 | 10 | 100 |


పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

# రాయికోడ్‌ను మరింత అభివృద్ధి చేస్తా

- సర్పంచిగా శశికళను గెలిపించండి
- పార్టీలకతీతంగా గ్రామానికి ఇంకా
- 100 ఇండ్లు ఇస్తా : మంత్రి వాకిటి శ్రీహరి

**నర్వ,డిసెంబరు15 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కల్వాల్,సీపుర్,రాజుపల్లి,పాతర్చేడ్,ఉందే కోడ్‌తో పాటు రాయికోడ్ గ్రామసర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పెద్ద మాలి శశికళను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యులకు మద్దతుగా సోమవారం రాయికోడ్‌లో ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి ఫుట్‌బాల్ గుర్తుకు,వార్డు సభ్యులకు కేటాయించిన వారి వారి గుర్తులపై ఓటు వేసి శశికళతో పాటు వార్డు సభ్యులను భారీమెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మట్లాడుతూ రాయికోడులో 65కొత్త రేషన్ – మిగతా4లో..

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన
# అభ్యర్థులకు రెబల్స్ బెడద

- జీపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచులు ఫిప్టీ..ఫిప్టీ?
- భూత్పూర్ మండలంలో కొన్ని జీపీలలో త్రిముఖ,చతుర్ముఖ పోటీ



**భూత్పూర్,డిసెంబర్ 15,ప్రభాతవార్త :** ఎల్లుండి భూత్పూర్ మండలంలోని 14గ్రామపంచాయతీలలో జరిగే సర్పంచులు,130వార్డు సభ్యుల పదవుల కోసం జరిగే మూడో విడత జీపీ ఎన్నికల్లో కొన్ని చోట్ల ద్విముఖ,మరికొన్ని చోట్ల తిముఖ,ఇంకొన్నిచోట్ల చతుర్ముఖ పోటీ నెలకొంది .మండలంలోని 19జీపీలకుగాను ఇప్పటికే ఐదు గ్రామపంచాయతీల సర్పంచులు ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవతో ఏకగ్రీవంకాగా, ఈ ఐదు సర్పంచు పదవులు కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లాయి.మిగిలిన 14గ్రామ పంచాయతీ సర్పంచు పదవుల కోసం 67మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.ఇక 174వార్డు సభ్యులకుగాను,44మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యాయి.మిగిలిన 130వార్డు సభ్యులకుగాను 398మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అయితే ఈ సారి జీపీ ఎన్నికలలో అధికార పార్టీ కాంగ్రెస్‌కు రెబల్స్ బెడద తప్పడం లేదు. మండలంలోని వెల్కిచర్ల,కప్పెట మరికొన్ని జీపీలలో కాంగ్రెస్‌కు రెబల్స్ బెడద ఉంది.మండలంలోని వెల్కిచర్లలో అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పర్వతాలుకు రెబల్‌గా టికెట్‌ను నాశించి భంగపడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంరెడ్డి తన వర్గం నుంచి కాంగ్రెస్‌కు రెబల్‌గా పోటీలో రమేష్‌ను నిలబెట్టి ఎలాగైనా పోటీలో గెలవాలనే తపనతో ఉన్నారు.అయితే ఈ గ్రామంలో చతుర్ముఖ పోటీ ఉంది.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ బల పరిచిన అభ్యర్థి మరో పర్వతాలు పోటీలో ఉన్నారు.ఇక బీసీ సామాజిక వర్గం నుంచి బీజేపీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి బాలస్వామి యాదవ్‌కు బీసీ సామాజిక వర్గంతో పాటు బీజేవైఎం యువకులు వెంటుండి మద్దతు తెల్పుతున్నారు.ఇదే సామాజిక వర్గం నుంచి పర్వతా లు పోటీ పడుతుండడంతో వెల్కిచర్లలో సర్పంచి గెలుపు నల్లేరు మీద నడకేంకాదని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇక కప్పెటలో సర్పంచి అభ్యర్థులలో అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మూసగౌడ్ రంగంలో ఉండగా,సర్పంచి అభ్యర్థిగా రంగంలో అధికార పార్టీ కాంగ్రెస్‌కు చెందిన మరో అభ్యర్థి వేణు కాంగ్రెస్‌కు రెబల్‌గా పోటీ పడుతుండడం విశేషం. కాంగ్రెస్‌కే కాకుండా ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు కూడా ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో రెబల్స్ బెడద ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలోని రావులపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచి తొండశ్రీశైలం బీఆర్ఎస్ నుంచి సరైన మద్దతు లేక పార్టీ బలపరిచిన కంపిలి వెంకటేష్‌కు రెబల్‌గా పోటీచేస్తున్నారు. ఇప్పటికే ఐదు సర్పంచి స్థానాలు తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ భూత్పూర్ మండలంలో మరిన్ని సర్పంచి స్థానాలు గెలిచి భూత్పూర్ మండలంలో గ్రామపంచాయతీలలో పట్టు సాధించాలనే తపనతో ఉండగా,గ్రామస్థాయిలో తమ ప్రభవాన్ని చాటుకునేందుకు బీఆర్ఎస్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది.మండలంలోని ఐదుగురు సర్పంచులతో పాటు కొత్తమొల్గర, హస్నాపూర్,కప్పెట,కరివెనలలో గ్రామపంచాతీలను గెలిచి మండలంలో పట్టు సాధించేందకు కృషిచేస్తోంది.ఇక ప్రతిపక్ష – మిగతా2లో..

# పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ

**పెబ్బేరు,డిసెంబరు15 ప్రభాతవార్త:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 17వ తేదీన శ్రీరంగపూర్,పెబ్బేరుమండలాల్లో నిర్వహించనున్నారు.ఈనేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీరంగాపూర్,పెబ్బేరుమండలాల్లో పర్యటించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లనుఆర్వోలు తప్పనిసరిగా తనిఖీచేయాలని సూచించారు.పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు అన్ని ఉన్నాయో లేదో చెక్ చేసిన తర్వాతే సిబ్బందికి పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ బయట అతికించే ఫారం9 వివరాలు సక్రమంగా రాసి అతికించాలన్నారు.ఈరెండు విషయాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఏమైనా పొరపాట్లు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాగ్రత్తగా పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులని అడిగి నివృత్తి చేసుకోవాలని,అంతేగాని పొరపాట్లకు మాత్రం తావు ఇవ్వొద్దని సూచించారు.కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించే సమయంలో అభ్యర్థిని లేదా వారి ఏజెంటును మాత్రమే అనుమతించాలని,మొబైల్ ఫోన్‌ను అనుమతించడానికి వీల్లేదని తెలియజేశారు.

**పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ స్థలాల పరిశీలన**

పెబ్బేరు మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయఆవరణల్లో మంగళవారం పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్‌కొరకు చేయనున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామగ్రిపంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లుచేయాలని సూచించారు.బృందాలు,గ్రామపంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా టెంట్లు,భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిగంటకల్లా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలు దేరి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండలాల్లో డిసెంబర్ 15వతేదీ సాయంత్రం5గంటల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడం జరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం,ధన ప్రభావం కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన...**

శ్రీరంగాపూర్, పెబ్బేర్ మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచించారు ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపిఓ రోజా, తహసిల్దార్ మురళి గౌడ్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**


పోలింగ్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్


పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## పోగొట్టుకున్న చరవాణిలు అందజేత

**కృతజ్ఞతలు తెలియజేసిన సెల్ ఫోన్ బాధితులు**

**గద్వాల టౌన్ డిసెంబర్15, ప్రభాతవార్త:** సోమవారం మల్దకల్ మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన బోయ హనుమంతు నేతువానిపల్లి గ్రామం మరియు గౌళ రమేష్ మద్దెలబండ గ్రామాలకు సంబంధించిన సెల్ ఫోన్ లు కొన్ని నెలల క్రితం చోరికి గురవ్వడంతో అప్పట్లో మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. దీనిపై మల్దకల్ ఎస్సై. నందీకర్ కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రెస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి బాధితులకు అందజేశారు. ఇందుకు బాధితులు ఎస్సై. నందీకర్ కు, కానిస్టేబుల్ విజయరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.



బాధితులకు సెల్ ఫోన్లు అందజేసిన ఎస్ఐ

**తమ కుటుంబ సభ్యుల సహకారంతో**

## గ్రామాభివృద్ధికి పాటుపడతా : ఎన్నారై సతీమణి గీత

**ఉప్పునుంతల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** తమ కుటుంబ సభ్యులు అమెరికాలో స్థిరపడి గ్రామాభివృద్ధి కోసం వారి సహకారంతో అభివృద్ధికి పాటుపడతానని ఉప్పరపల్లి సర్పంచ్ అభ్యర్థి బొజ్జ గీత ఓటర్లకు హామీ ఇస్తూ వారి ఆశీర్వాదం పొందుతున్నారు. సోమవారం ఉప్పరపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాం, తమ గ్రామం అభివృద్ధి చెందాలని ఎన్నో రోజుల నుంచి కలలు కంటున్నామని గ్రామాభివృద్ధి చేపట్టే మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో తమ కుటుంబ సభ్యుల అండదండలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం పాటు పడతానని సర్పంచ్ అభ్యర్థి బొజ్జ గీత ప్రజలకు వివరించారు. గ్రామ సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం కల్పించాలని తమ అభివృద్ధిని చూసే కల నెరవేర్చాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తాము స్వప్రయోజనానికి పాటుపడే కుటుంబం కాదని తమ తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి చాలామందికి విద్యానందించిన మహనీయుని కలలు నెరవేర్చేందుకు తాము ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటామని తమ కుటుంబ సభ్యురాలు బొజ్జ గీతను సర్పంచుగా ప్రజలు, ఓటర్లు గెలిపించుకుంటే రెండు సంవత్సరాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ఎన్ఆర్ఐ ప్రతినిధులు బొజ్జ రవీందర్ రెడ్డి, బొజ్జ అమరేందర్ రెడ్డి లు ఓటర్ల ముందు వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో ఎన్నారై ప్రతినిధులు బొజ్జ రవీందర్ రెడ్డి, బొజ్జ అమరేందర్ రెడ్డి లు

## ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం

**నిబంధనలను ఉల్లంఘిస్తే చర్య తప్పవు**

**ఉప్పునుంతల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** రేపు జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో నిర్వహించే సమావేశాలు, ర్యాలీలు సోమవారం సాయంత్రం 5 గంటలలోపు నిర్వహించుకోవాలని ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు. నేడు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలకు ఎవరు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించిన చట్టపరంగా నిరుద్దేమినని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సహకరించాలని, సోమవారం సాయంత్రం ఐదు గంటల తర్వాత రాజకీయ ప్రచార సామాగ్రిని తొలగించాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు స్థానిక పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు.



ఎస్సై వెంకట్ రెడ్డి

## ముదిరాజ్‌లు రాజకీయంగా ముందుండాలి

**-ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మండలి వైస్ చైర్మన్ డా.బండ ప్రకాష్ ముదిరాజ్**

**వెల్దండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ముదిరాజులు రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మండలి వైస్ చైర్మన్ డా.బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం శ్రీశైలం నుంచి హైదరాబాద్ బయలుదేరిన క్రమంలో వెల్దండ మండల కేంద్రంలో కాసేపు ఆయన ఆగి ముదిరాజ్‌లతో చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల స్థానిక ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన వెల్దండ ఉపసర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్ వార్డు సభ్యులు మిరియాల మంజుల శ్రీను, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, చెర్కూర్ గ్రామ వార్డు సభ్యులు పురుగుల లాలయ్య, పురుగుల రమేష్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, జిల్లా యువజన ముదిరాజ్ అధ్యక్షులు చందు, జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ భానుచందర్, మండల అధ్యక్షుడు బాధేపల్లి మల్లేష్, యువజన అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్, అన్నెపు వెంకటేష్, మాసుల బాలరాజు, మొక్తల శ్రీనివాస్, క్యాసారపు మల్లేష్, గంటల నరసింహ, మాసుల మల్లేష్, రంగరాథి శ్రీశైలం, శివ, రమేష్ తదితర నాయకులు ఉన్నారు.



డా.బండ ప్రకాష్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు రెబల్స్ బెడద

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ మండలంలో తన పూర్వవైభవాన్ని తెచ్చుకునేందుకు గ్రామ స్థాయి నుంచే పట్టు భిగించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ బలపరిచినఅభ్యర్థులలో ఆశలు రేకెత్తిస్తున్నారు. మండలంలోని అన్నాసాగర్, పోతులమడుగు, తాటిపర్తి, కొత్తూర్, శేర్పల్లి, రావులపల్లి, కప్పెట, మద్దిగట్ల, కరివెనలతో పాటు మరికొన్ని గ్రామ పంచాయతీలలో మంచి పట్టు ఉన్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ కాంగ్రెస్‌కు కొత్తమొల్గర, హస్నాపూర్, మద్దిగట్ల, కప్పెట పాతమొల్గర, కరివెన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు మంచి పట్టు ఉందని తెలుస్తోంది. బీజేపీ కూడా స్థానిక ఎన్నికలలో గ్రామపంచాయతీ సర్పంచు పదవుల కోసం కొత్తమొల్గరలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాల్‌రెడ్డితో పాటు మరికొందరు వార్డు సభ్యుల పదవుల కోసం పోటీ పడుతున్నారు. ఏదేమైనా రేపు మూడో విడతగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాయంత్రానికల్లా సర్పంచులు, వార్డు సభ్యుల భవితవ్యం తేలనుంది.

## గెలుపొందిన సర్పంచ్‌లకు సన్మానం

**వెల్దండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని చెదురుపల్లి గ్రామ గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, చెదురుపల్లి సర్పంచ్ దన్‌సింగ్, ఉప సర్పంచ్ సహదేవ్, నగరగడ్డ తండా సర్పంచ్ శారద సాల్య నాయక్, బొల్లంపల్లి సర్పంచ్ ప్రసాద్‌లను వేర్వురుగా కలిసి సన్మానించారు. సన్మానిచ్చిన వారిలో రామచంద్రయ్యగౌడ్, తిరుపతయ్యగౌడ్, లింగమయ్యగౌడ్, యాదయ్యగౌడ్, శ్రీరాములు గౌడ్, మహేష్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## దేవాలయ నిర్మాణానికి విరాళం

**వెల్దండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గ్రామ మాజీఉపసర్పంచ్ మైసమ్మ శ్రీరాములు రూ.1 లక్ష విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టి భక్తులకు త్వరగా అందుబాటులోకి తీ సుకొని రావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చలకూర శ్రీనువాసులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు గోలి ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, భీమయ్యగౌడ్, నర్సిం హ్మా, మైసయ్య లాలయ్య, సందీప్ తదితరులు ఉన్నారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింత గాళ్ళ శ్రీనివాసులు**

**మండలంలో హోరెత్తిన ర్యాలీలు, సమావేశాలు**

**ముగిసిన పల్లె పోరు ప్రచారాలు**

**ఉప్పునుంతల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో మండల నాయకుల ప్రోత్సాలంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు వివరిస్తూ వారి ఆశీర్వాదాలు పొందుతున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చింత గాళ్ళ శ్రీనివాసులు ఓటర్ల ముందుకు వెళ్లి భవిష్యత్తులో చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికను వివరిస్తూ బ్యాట్ పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. మండల నాయకుల ప్రోత్సాలంతో ప్రజల అవసరాలను అనుకూలంగా అభివృద్ధి కోసం పాటుపడతారని వివరించారు. తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచిగా గెలుపొందిన వెంటనే అచ్చంపేట ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని అయ్యవారిపల్లి సర్పంచ్ అభ్యర్థి, డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల జగత్ రెడ్డి ఓటర్లకు వివరిస్తున్నారు. అదేవిధంగా పెనిమిళ్ళ గ్రామాభివృద్ధికి పాటుపడతామని జనరల్ మహిళా కావడం తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి కోరుతున్నారు. ఉప్పరపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తమకు మరొకసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేపడుతామంటూ ఉప్పరపల్లి సర్పంచ్ అభ్యర్థి అనంత విజయలక్ష్మి ఇంద్రసేనారెడ్డి ఇంటింటి ప్రచారంలో ఓటర్ల ఆశీర్వాదాలు పొందుతున్నారు. మండలంలో కాంగ్రెస్ రెబల్ బెడద మండలంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ బెడదతో ఓటర్లు తలలు పట్టుకుంటున్నారు. ఉప్పరపల్లి, దాసర్లపల్లి, వెల్టూరు, కంసానిపల్లి తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థులు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో దిగడంతో ఇద్దరు కావలసిన వారైనప్పటికీ ఎవరికి ఓటు వేయాలని ఓటర్లు తలలు పట్టుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ రెబల్ అభ్యర్థులు గెలుపు సాధించి ఎమ్మెల్యేకు, మండల నాయకులకు గిఫ్టుగా అందజేస్తామని రెబల్ అభ్యర్థులు పేర్కొంటున్నారు. గ్రామాలలో హోరెత్తిన ర్యాలీలు గ్రామపంచాయతీ ఎన్నికల పోరులో చివరి రోజైనా సోమవారం 5 గంటల వరకు ఎన్నికల ప్రచారం ముగియడంతో. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, ర్యాలీలు సమావేశాలు భారీ సంఖ్యలో నిర్వహించారు. అభ్యర్థులు జన సామూహం మధ్య అభ్యర్థులు ఓటర్లకు అభివాదం చెబుతూ తమకు కేటాయించిన గుర్తులకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. చివరి రోజున కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు గ్రామాల్లో హంగామ చేశారు.



ఉప్పునుంతలలో జరిగిన సమావేశంలో అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింత గాళ్ళ శ్రీనివాసులు

## గెలుపోటములపై కరివెనలో బీఆర్ఎస్ నేతల సమాలోచనలు

**భూత్పూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపోటములపై మండల బీఆర్ఎస్ నేతలు సోమవారం భూత్పూర్ మండలం కరివెనలో పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రత్యేక సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలు పోటములపై సమాలోచనలు జరిపి బేరీజు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు బీఆర్ఎస్ పట్ల ఆదరా భిమానాలు చెక్కుచెదరలేదని పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ స్పష్టం చేశారు. భూత్పూర్ మండలంలోని 19గ్రామ పంచాయతీలలో సగానికి పైగా సర్పంచి సీట్లను బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. మండలంలోని అన్నాసాగర్, పోతులమ దుగు, శేర్పల్లి, తాటిపర్తి, కొత్తూర్, రావులపల్లి, కరివెన, ఎల్‌కె తండా, కప్పెట, మద్దిగట్లలలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థులు గెలుస్తారన్నారు. తొలివిడత, రెండోవిడత సర్పంచి స్థానాలు అధిక శాతం బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే కైవసం చేసుకున్నారన్నారు. మండల, మున్సిపాలిటీ ఎన్నికలు ఎప్పుడు జరిపినా బీఆర్ఎస్ గెలుపు తథ్యమని బస్వరాజ్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి మల్లేష్, బాల్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, తూము శ్రీనివాస్ రెడ్డి, మొహ్మద్‌సాధిక్, యాదిరెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, అంజనేయులు, పార్టీ బలపరిచిన కరివెన గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



కరివెన జీపీ ఎన్నికల అభ్యర్థుల గెలుపోటములపై సమాలోచనలు చేస్తున్న భూత్పూర్ మండల బీఆర్ఎస్ నేతలు

## భీమారంగంలో ఎఫ్‌డీఐ పెంపును ఖండించిన ఎంప్లాయిస్

**గద్వాలటౌన్ , డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం 2025 డిసెంబర్ 12న ప్రో క్యాపిటల్ ఆర్థిక సంస్కరణలకు ఆమోదం తెలిపిందనీ, భీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని వంద శాతానికి పెంచి విదేశీ మూలధనానికి సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వడం అనారోగ్యకరమైన నిర్ణయం అని గద్వాల ఎల్ ఐ సి బ్రాంచి ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అన్నారు. సోమవారం గద్వాల ఎల్ ఐ సి బ్రాంచిలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ ఎఫ్ డి ఐ పెంపు నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకే కాకుండా దేశీయ భీమా సంస్థలకు కూడా తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపిస్తుందనీ, ఇప్పటికే ఉన్న భీమా సంస్థలను బలవంతంగా స్వాధీనం చేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయనీ, విదేశీ మూలధనానికి సంపూర్ణ స్వేచ్ఛ, అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భీమా రంగం క్రమబద్ధంగా అభివృద్ధి చెందకుండా, లాభాలపై మాత్రమే దృష్టి కేంద్రీకృతమవుతుందన్నారు. భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఎఫ్ డి ఐ పరిమితిని పెంచాలనే నిర్ణయాన్ని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్పొరేట్ పక్షపాతంతో కూడిన ఆర్థిక విధానాల నుంచి ప్రజాకేంద్రీకృత విధానాల వైపు ప్రభుత్వం మళ్లాలని , కార్పొరేట్ రంగం లాభాల కంటే ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్ ఐ సి ఎంప్లాయిస్ రాఘవేంద్ర, ఉదయ్ కుమార్, సూరజ్, లక్ష్మీకాంత్, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు

## మండల బిఆర్ఎస్ నూతన సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే సన్మానం

**రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే.. కార్యక్రమంలో నాయకులు**

**నవాబుపేట, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన స్థానిక గ్రామ పంచాయతీల సర్పంచులుగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచి ఎన్నికైన సర్పంచు, ఉప సర్పంచ్ లను మాజీ ఎమ్మెల్యే చర్ల కోల లక్ష్మారెడ్డి, నవాబుపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడెమోని నర్సింలు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఇందిరాదేవి ఆధ్వర్యంలో గెలుపొందిన అభ్యర్థులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి ఇందిరా దేవి స్వగృహ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల మీపై పెట్టుకున్న నమ్మకాన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పని చేసి తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వారి అమలు కాని పథకాల పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత చూపించారని టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో అధికారం లేకున్నా బిఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకంతో అధిక మొత్తంలో బీహార్ సర్పంచ్లను గెలిపించారని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాబోయే కాలంలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రాబోతుందని ఈ సందర్భంగా వారన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీపీ అనంతయ్య, మాజీ ఎంపీపీ శ్రీను, రవీందర్ రెడ్డి, మాజీఎంపీటీసీలు లోకిరేవు సత్యం, తాజా సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సన్మానించిన బడిన సర్పంచులలో ఎన్మనగండ్ల రంజిత్, రుద్రారం రవీందర్ గౌడ్, చౌడూరు కోట సునీత, జంగమయ్యపల్లి శివకుమార్, మెట్టుగడ్డ తాండ లక్ష్మణ్, దర్పల్లి బాలకిష్టమ్మ, పల్లె గడ్డ బాలరాజు, హనుమసానిపల్లి భీమయ్య, కాకర్లపాడు బాలయ్య, వెంకటేశ్వర తండా లింబ్యా నాయక్, కేశవరావు పల్లి వెంకటయ్య, బట్టోని పల్లి తండా స్వాతి, దయా పంతులపల్లి కోస్గి కమలమ్మ, మల్లారెడ్డిపల్లి తోట రాములు, కొల్లూర్ సేవ్య నాయక్, లింగంపల్లి ఎర్రోళ్ల యాదగిరి, కొండాపూర్ రాఘవేందర్, లోకిరేవు అనసూయలు సన్మానించబడ్డారు.



గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**ఆత్మకూరులో నామమాత్రంగా బిఆర్ఎస్**

## సత్తా చాటిన కాంగ్రెస్ గెలుపు

**ఆత్మకూర్ డిసెంబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజు కొనసాగిన పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆత్మకూరు మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల గాను 11 స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటగా ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ మాత్రం మండలంలో కేవలం రెండు సర్పంచ్లను గెలుచుకోవడం నామమాత్రంగా భావించవచ్చు. గత శాసనసభ ఎన్నికల సమయంలో దాదాపు 4000 ఓట్లకు పైబడి ఆధిక్యత సాధించగా వెంటనే జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం దాదాపు పదివేల పైచిలుకు ఓట్లతో వెనుకబడిపోవడం పట్ల పలువురు ఆశ్చర్యమే వ్యక్తం చేశారు. గత పార్లమెంటు ఎన్నికల సమయంలో ఆత్మకూరు మండలం నుంచి ఆధిక్యత సంపాదించిన బిజెపి మాత్రం ఆత్మకూరు మండలంలో కేవలం గుంటిపల్లి గ్రామ ఉపసర్పంచ్ మాత్రమే గెలుపొందడం దానికి తోడుగా మండలంలోని వివిధ గ్రామాలలో అక్కడక్కడ వార్డు మెంబర్లతో సరిపెట్టుకోవడం పట్ల ఉనికి కోల్పోతుందనే ప్రచారం కొనసాగుతుంది. అధికార పార్టీ నాయకులు మాత్రం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైనప్పటినుండి మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికలకు ముందే రెండు గ్రామాలను ఏకగ్రీవం చేసుకోగా ఎన్నికల్లో సైతం దాదాపు తొమ్మిది గ్రామాలను కాంగ్రెస్ పార్టీ అస్తగతం చేసుకోవడం విశేషం. గత పది సంవత్సరాలుగా ఆత్మకూరు మండలంలో ఒక్క సర్పంచ్ కూడా గెలవని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో 13 గ్రామాలకు గాను 11 గ్రామాలను కైవసం చేసుకోగా ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ మాత్రం మండలంలోని మూలమల్ల మరియు పిన్నంచర్ల గ్రామాలలో మాత్రం సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని నామమాత్రంగా ఉనికి చాటుకోవడం విశేషం. పంచాయతీ ఎన్నికలకు ముందుగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో పర్యటించడమే కాకుండా మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం అంతేకాకుండా మండలంలోని జూరాల గ్రామం నుండి గద్వాల్ వరకు కృష్ణా నదిపై అదనపు వంతెన బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఓవైపు ఎండగట్టి తున్నప్పటికీ పంచాయతీ ఎన్నికల పట్ల పూర్తిస్థాయి పట్టు సాధించకపోవడం ఆ పార్టీ నాయకులకు ఆందోళన కలిగించే విషయంగా కనిపిస్తుంది. ఏది ఏమైనాప్పటికీ ఆత్మకూరు మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం బిజెపి మరియు టిఆర్ఎస్ పార్టీలను తరదన్నే విధంగా 13 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల రాబోయే మున్సిపల్ మరియు ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో సైతం ఇదేవిధంగా కలిసి పనిచేసి సంపూర్ణ ఆదిత్యాన్ని సంపాదించుకుంటామని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు ప్రభాతవార్తకు వివరించారు.

## అయ్యప్ప దీక్షాస్వాములకు అన్నప్రసాదం



స్వాములకు అన్న ప్రసాదం నిర్వహిస్తున్న నాగరాజ్‌గౌడ్

**భూత్పూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధమైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్ సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీమునిరంగస్వామి అలయంలోబ భూత్పూర్ మండల, పట్టణ అయ్యప్పస్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు రెండొందలకుపైగా అయ్యప్ప దీక్షా స్వాములు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు గొడుగు వెంకటయ్యతో పాటు ఇతర జర్నలిస్టులు అర్వ విజయ్‌కుమార్, బి వెంకటేశ్వరరావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం

**శరణు ఘోషతో మార్మోగిన ఆలయం**





శబరి యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు

**పెబ్బేరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమ మహోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తుల మధ్య స్వాముల శరణు ఘోషతో ఆలయంలో అయ్యప్ప నామస్మరణం మారిమోగింది. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో బాలవర్ధన్, దామోదర్ గురుస్వాముల ఆధ్వర్యంలో 36 మంది అయ్యప్ప స్వాములు (41రోజులు) మండల కాలం పాటు దీక్ష పూర్తి చేసుకొని శబరిమలైకి ఇరుముడితో బయలుదేరారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో అయ్యప్ప స్వాములకు, భక్తులకు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతి అయిన "కన్నె స్వాములను" 18 మంది స్వాములను వనయాత్ర తీసుకెళుతున్నట్లు గురుస్వాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు ఏఐఎంఐఎం విస్తృతస్థాయి సమావేశం

**ఆత్మకూర్ డిసెంబర్ 15, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మంగళవారం రోజు ఏఐఎంఐఎం మండల పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లుగా ఆ పార్టీ మండల నాయకులు నిరంజన్, ఇమ్రాన్ తదితరులు ప్రభాతవార్తకు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అనుసరించే విహాల గురించి కొనసాగుతున్న విస్తృతస్థాయి సమావేశానికి హైదరాబాద్ ఏఐఎంఐఎం సీనియర్ నాయకులు అబ్దుల్ బిన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాది మహబూబ్నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ తదితరులు వస్తున్న నేపథ్యంలో మండలంలోని పార్టీ కార్యకర్తలు విధిగా హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గంగాపురంలో మహాపడిపూజ, ఇరుముడి కార్యక్రమం



ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న చించోడ్ అభిమన్యురెడ్డి

**జడ్చర్ల, డిసెంబర్15, ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని గంగాపురంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం భక్తి శ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. జగదీశ్వర్ రెడ్డి స్వామి సన్నిధానం నుండి 36 మంది ఇరుముడి కార్యక్రమం, పడిపూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి, కౌన్సిలర్స్ ప్రశాంత్ రెడ్డి, నందకిషోర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

◆ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేర్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** మూడవ విడత ఎన్నికల ప్రచారంలో చివరి రోజు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచులతో కొందరు సన్నాసులు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ ఫోటోలు దిగుతూ ప్రజల ముందు నిస్సిగ్గుగా నీతులు వల్లిస్తున్నారని ఇలాంటి రాజకీయ వ్యభిచారానికి పాల్పడి నాయకులను ప్రజలు ఎప్పటికీ నమ్మబోరని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం,జనంపల్లి,బూడిదపాడు,పాతసుగుర్,కొత్తసూగూరు,యాపర్ల, గుమ్మడం, గుమ్మడంతాండ,అయ్యవారిపల్లి, పాతపల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేకి స్వాగతం పలుకుతూ డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ పూల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో నాయకులుగా చలామణి అయ్యే కొందరు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారానికి తెరలేపారని ఆయన అన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి పనిచేసే వారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొనే వారిని దగ్గరకు కూడా రానివ్వకూడదన్న మాటలను కొందరు సన్నాసులు వక్రీకరించి శునకానందం పొందుతున్నారని ఆయన అన్నారు. ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన నీచ రాజకీయాలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువగా ఉందని నేడు సర్పంచులుగా నిలబడిన అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదని అంతిమంగా మనమే విజయం సాధిస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సన్న బియ్యం పంపిణీ, ఉన్నత విద్య, మెరుగైన వైద్యం అందిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని రానున్న మూడు సంవత్సరాలలో గ్రామాలన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీబలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగాగెలిస్తే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయన్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు పూర్తిగానిర్వీర్యం అయిపోయాయని ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని అలాంటి పాలన అందించిన నాయకులు నేడు నీతులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నీతి మాలిన తనం అన్నారు. మూడు సంవత్సరాలు మరో 10 సంవత్సరాలు మొత్తం 13 సంవత్సరాలు



కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని దొంగల మాటలను నమ్మి ఇతరులకు అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదినిరెడ్డి,ఉపాధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, పట్టణాధ్యక్షులువెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, సత్యం, రాములు యాదవ్, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్
- మూడో విడత ఎన్నికలపై శిక్షణ



మాట్లాడుతున్న మధుసూదన్ నాయక్, హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 15,ప్రభాతవార్త:** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్‌ను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలని, పి.ఓ డైరీ ప్రకారం ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణ లో నివృత్తి చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుకున్న పోలింగ్ సామగ్రిని పి.ఓ లు, ఓ.పి.ఓలు జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్ శిక్షణ నిచ్చారు. డివిజనల్ పంచాయతీ అధికారి రామ్‌మోహన్, ఏ. ఎం. ఓదుంకుడు శ్రీనివాస్, సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## చదువుకు బదులు చీపురు!

◆ విద్యార్థితో పనులు చేయించిన ప్రధానోపాధ్యాయుడు



పాఠశాలలో పాఠశాల ప్రాంగణం శుభ్రం చేస్తున్న విద్యార్థిని

**మద్దూరు, డిసెంబరు15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని మన్నాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినితో పాఠశాల ప్రాంగణంలో వివిధ పనులు చేయించడంపై తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చదువు చెప్పాల్సిన చోట బాల కార్మికుల్లా పనులు చేయించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 45 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల సందర్భంగా ఒక ఉపాధ్యాయుడు నారాయణపేట జిల్లాలో జరుగుతున్న మూడో విడత సర్పంచ్ ఎన్నికల విధులకు వెళ్లినట్లు సమాచారం. అయితే మిగిలిన ప్రధానోపాధ్యాయుడు విద్యా బోధనపై దృష్టి పెట్టకుండా విద్యార్థినితో శుభ్రత తదితర పనులు చేయించటం తీవ్రవివాదాస్పదంగా మారింది. చిన్నారుల హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన ప్రధానోపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు పలువురు డిమాండ్ చేస్తున్నారు. కొత్తపల్లి మండల విద్యాధికారి ఆంజనేయులును వివరణ కోరగా, విద్యార్థినితో పాఠశాల పనులు చేయించినట్టు ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు. దీనిపై సంబంధిత ప్రధానోపాధ్యాయుడికి నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. ఘటనను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రెండో విడతలో గెలిచిన ఆయా పార్టీల సర్పంచులు

అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



సర్పంచ్ అభ్యర్థులను సన్మానించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**ఇటిక్యాల డిసెంబర్ 15, ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గంలో ని ఐజ. వడ్డేపల్లి. రాజోలి మండలాలలోని గ్రామాలలో 2వ విడతలో ఆదివారం సర్పంచ్. వార్డ్ మెంబర్లకు ఎన్నికలు జరిగాయి.మధ్యాహ్నం ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం గెలిచిన సర్పంచ్‌అభ్యర్థులు. వార్డ్ మెంబర్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామం ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సొంత గ్రామం కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుగా మహేశ్వరమ్మ1707 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. అలాగే రాజోళి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గంగిరెడ్డి 2 వేల కు పైగా ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా గెలుపొందారు.అంతేకాక చిన్న తాండ్రపాడు..మాన్ దొడ్డి.చిన్నదన్ వాడ. రామా పురం.ననునూరు. భూంపురం.తిమ్మాజిపల్లి. ఈడిగోనిపల్లి.పెద్ద తాండ్రపాడు. తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు.దీంతో సోమవారం శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్‌మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్. వార్డ్ నెంబర్లు కలిశారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను ఎఐసిసి కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఘనంగా సన్మానించి అభినందనలు. అదేవిధంగా పెద్ద తాండ్రపాడు గ్రామం సర్పంచ్‌గా గెలిచిన సుబ్బారెడ్డి ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగలసీతారాంరెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు.

## ఉమ్మడి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను నమోదు చేసుకున్న ఉద్యోగులు



పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ట్రైని డిప్యూటీ కలెక్టర్లు

**ఇటిక్యాల డిసెంబర్ 15, ప్రభాతవార్త;** ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని 26 గ్రామపంచాయతీలకు ఈనెల 17వతేదీన 3వ విడత సర్పంచ్. వార్డ్ మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎన్నికల విధులలో పాల్గొంటుండగా ఉద్యోగులకు ప్రత్యేకంగా ఇటిక్యాల. ఎర్రవల్లి మండలాల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో ఇటిక్యాల మండలంలో సర్పంచ్‌కు 37.వార్డ్ మెంబర్లకు 31 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయినట్లు ఎంపీడీవో మహ్మద్ అజార్‌మోహియుద్దీన్ తెలిపారు. అలాగే ఎర్రవల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు కేంద్రంలో ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు71 సర్పంచ్‌కు. 62వార్డ్ మెంబర్లకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయినట్లు ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ తెలిపారు.. ఇటిక్యాల, ఎర్రవల్లి, మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదు కార్యక్రమాన్ని ట్రైని డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్‌రెడ్డి. రాజ్‌కుమార్‌లు పర్యవేక్షించారు. అంతేకాక పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదు కేంద్రాలవద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ ,పోస్టల్ బ్యాలెట్ నమోదు కేంద్రం పిఓలు, ఓపిఓలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు



పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు

**శ్రీరంగాపూర్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర అధికారులు 76 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎంపీడీవో రవి నారాయణ తెలియజేయడం జరిగింది.

## హన్వాడలో ప్రజాస్వామ్య విజయం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సురేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 15,ప్రభాతవార్త:** స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకుని విజయాన్ని అందుకున్న హన్వాడ మండలంలోని నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు వార్డుసభ్యులకు క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఘనంగాసన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకుని విజయాన్ని అందుకున్న హన్వాడ మండలంలోని నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులకు క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలిచ్చిన అధికారం బాధ్యతతో కూడుకున్నదని గుర్తు చేశారు. గ్రామాల్లో శాంతి, సమైక్యత, పరస్పర గౌరవం నెలకొల్పుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని గ్రామాలను ఆదర్శవంతమైన అభివృద్ధి



సర్పంచులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా నిజమైన లబ్ధిదారులకు జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.అనంతరం ఎమ్మెల్యేను సీనియర్ నాయకుడు మారెపల్లి సురేందర్‌రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికలుఇంత ప్రశాంతంగా జరిగేవి కావని, పోటీ చేయాలన్న భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఉండేదన్నారు. స్వేచ్ఛా వాతావరణ లేకుండా ఉండేదని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే యెన్నం హయాంలో పాలమూరులో ఏదో హామీ అమలు కావడంతో ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు బరిలో ఉన్నావారు పోటీలో నిలిచేలా స్వేచ్ఛను కల్పించామని పేర్కొన్నారు.గతంలో కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితామధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్‌కుమార్, ఎన్.పి.వెంకటేష్, మారెపల్లి సురేందర్‌రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాతపల్లిలో మూడోసారి ఎర్రజెండా




సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**ధన్వాడ, డిసెంబరు15 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం పాతపల్లి గ్రామం మరోసారి వామపక్ష రాజకీయాలకు బలమైన కంచుకోటగా నిలిచింది.తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ వరుసగా మూడవసారి ఘన విజయం సాధించి ఎర్రజెండాను గర్వంగా ఎగరవేసింది. ఈ ఫలితం కేవలం ఎన్నికల విజయం మాత్రమే కాకుండా ప్రజల నమ్మకానికి, నిరంతర పోరాటానికి ప్రతీకగా మారింది. పాతపల్లి ఫలితాలు వెలువడగానే గ్రామంలో ఎర్రజెండాలతో విజయోత్సవాలు నిర్వహించారు. కార్యకర్తలు, గ్రామస్తులు కలిసి సంబరాలు చేసుకుని నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రజలిచ్చిన బాధ్యతను మరింత నిజాయితీగా నిర్వర్తిస్తామని నూతన సర్పంచ్ టేరప్ప, ఉప సర్పంచ్ అనిత స్పష్టం చేశారు. నాయకత్వానికి ప్రజల పట్టంఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కుర్వ టేరప్ప సర్పంచ్‌గా, అనిత ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అంతేకాకుండా గ్రామంలోని ఆరు వార్డుల్లో సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ అభ్యర్థులే విజయం సాధించారు. వార్డు సభ్యులుగా వెంకటమ్మ (6వ వార్డు), అనిత, శ్రీనివాసులు, సుక్కలక్ష్మి, టి. బీరప్ప, బోయలక్ష్మిలు ఎన్నిక కావడం పార్టీకి సంపూర్ణ ఆధిపత్యాన్ని తెచ్చిపెట్టింది. పోరాటాల నుంచే పాతపల్లిలో గత మూడుసార్లు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ విజయానికిమూలం ప్రజలసమస్యలపై చేసిన పోరాటాలేనని రాజకీయపరిశీలకులుఅంటున్నారు. ఉపాధి,పేదల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, గ్రామంలో మౌలిక వసతుల కల్పనవంటి అంశాలపై పార్టీ నిరంతరం ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్వహించడంతో ప్రజల్లో విశ్వాసం పెరిగింది.అభివృద్ధి ప్రజా స్వామ్య పాలగత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, పార దర్శక నిర్ణయాలు,ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వమే ఈ విజయానికి బలమైన పునాదిఅని పార్టీ నాయకులు తెలిపారు. సమస్య ఏదైనా నేరుగా గ్రామసభలో చర్చించి పరిష్కారం చూపిన విధానం ప్రజలను ఆకట్టుకుందని గ్రామస్తులు చెబుతున్నారు. జిల్లారాజకీయాల్లో ప్రత్యేక స్థానంవరుసగా మూడోసారి గెలుపుతో పాతపల్లి గ్రామం జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లోనూ ప్రజలు ఎర్రజెండాకే మద్దతు పలకడం వామపక్షాలకు బలమైన సంకేతంగా మారింది. రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని పార్టీ నేతలు తెలిపారు.

## గ్రామాలలో మూగబోయిన మైకులు

◆ ముగిసిన 3వ విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం

**ఇటిక్యాల డిసెంబర్15, ప్రభాతవార్త:** ఉమ్మడి ఇటికాల మండలంలో మూడవ విడత ఈ నెల 17వ తేదీన బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు సర్పంచ్. వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహిస్తుండగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సర్పంచ్ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఉమ్మడి ఇటికాల మండలంలో ఎర్రవల్లి. కొండేరు. మునగాల.చాగాపురం.తదితర గ్రామాలలోఆటలతో మైకుల ద్వారాగత ఐదు రోజుల నుండి పోటీచేసిన ఆయా పార్టీలకు చెందిన మరి ఈ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులు మైక్ ల ద్వారా ప్రచారం చేయించారు.నేటి సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగియడంతో గ్రామాలలో మైకులు మూగబోయాయి. అంతేకాక మద్యం షాపులు కూడా మూసివేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేటి సాయంత్రం 5 గంటలకు సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల ప్రచారం ముగియడంతోపోటీ చేసిన అభ్యర్థులు ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని అనుమతులు లేకుండా ఎలాంటి ప్రచారాలు చెయ్యరాదని అలాగే ఓటర్లకు ప్రలోభాలు. ఒత్తిళ్లు. మద్యం.డబ్బుల పంపిణీ వంటివి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఇటిక్యాల. కోదండపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.లు కే. రవి. మురళి పోటీ చేసిన అభ్యర్థులకు సూచించారు. ఉమ్మడి మండలంలో 29 పంచాయతీలు ఉండగా వావిలాల. మొగలి రావల్ చెరువు. ఆర్.గార్లపాడు గ్రామాలలో సర్పంచ్.వార్డు మెంబర్లు ఏకగ్రీవం అయ్యారు. మిగిలిన 26 గ్రామ పంచాయతీలలో సర్పంచ్..వార్డ్ మెంబర్లకు 17వ తేదీ బుధవారం ఎన్నికలు జరగనున్నాయి.






## సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలి

- డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి ఇందిర



**మహబూబ్‌నగర్, డిసెంబర్15,ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల కోసం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి ఇందిరా కోరారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డిఇందిరా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లాలోని శిశు గృహ, చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న పిల్లల వసతి, ఆహారం, విద్య, వైద్య సదుపాయాలు, భద్రత తదితర అంశాలను పరిశీలించారు. పిల్లల హక్కులు, సంరక్షణ, భద్రతపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శిశు గృహ, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్‌ను సందర్శించిన ఆర్డీఓ



విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న ఆర్డీఓ జనార్ధన్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆర్డీఓ జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్టల్‌ను ఆర్డీఓ జనార్ధనరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థుల విద్యా,వసతి సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు తన సొంత డబ్బులతో క్రికెట్ బ్యాట్లు మరియు వాలీబాల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ,చదువుతో పాటు క్రీడలు కూడాశారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతోచదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్తల్ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్ కె.ప్రణయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**మక్తల్ టౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తేది: 15.12.2025 నుండి తేది:05.01.2026 వరకు) మూడు వారాల కాలపరిమితికి గాను అధికారికంగా విధులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ,మౌలికవసతుల పర్యవేక్షణ, ప్రజాసమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారి స్తానని తెలిపారు. మూడు వారాల వ్యవధిలో పట్టణ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైనసేవలు అందించేందుకుకృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను పరిశీలించిన కలెక్టర్



**శ్రీరంగాపూర్, డిసెంబరు15 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా నిస్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ (ఓటర్ఐడి) లేదా మరో, గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్టులో నమోదు చేయాలని సూచించారు.ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు శ్రీరంగాపూర్ మండల ఎంపీడీవో రవి నారాయణ, తహసిల్దార్ రాజు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్,ఉప సర్పంచును సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్

**మద్దూరు, డిసెంబరు15 ప్రభాతవార్త:** మద్దూరు మండల పరిధిలోని దోరేపల్లి గ్రామంలో సర్పంచ్ గా గెలుపొందిన నవిత అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ నరేష్ లను పిఎసిఎస్ చైర్మన్ గూళ్ళ నరసింహులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు తమ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దోరేపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మూడో విడతకు సన్నద్ధం కావాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

బ్యాలెట్ బాక్స్‌లు ఆలస్యం చేయకుండా ఒకే సారి పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లలో పోలింగ్ సిబ్బందికి సరి పోయే విధంగా బోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ తరవాత మధ్యాహ్నం 1 గంటకు బస్సుల్లో జోన్ రూట్ వారిగా ఏర్పాటుచేసిన బస్‌లలో వెళ్లాలని సూచించారు. బస్ లు,ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు.తహసిల్దార్ లు 100 ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసుకొని ఏ ఎ.స్.డి(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) లిస్ట్ జీ.పి వారిగా,వార్డు వారిగా పూర్తి చేసి పి.ఓ లకు అందించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు.పోలింగ్ సిబ్బంది సంక్షేమంకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు..పోలింగ్ సిబ్బంది బసకు తగిన విధంగా పోలింగ్ కేంద్రాల్లో పారిశుధ్యం,టాయిలెట్ లు శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శి లు ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు కౌంటింగ్‌కు అనువైన విశాలమైన గదిని ఏర్పాట్లు చేయాలని,స్పేస్ మనుద రించి కౌంటింగ్‌కు అవసరమైన టేబుల్స్ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కౌంటింగ్‌గదిలో వెలుతురు ఉండాలని,టేబుల్స్ మధ్య కూడా గ్యాప్ ఉండా లని అన్నారుకౌంటింగ్ ప్రక్రియ ను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ననుసరించి వీడియోగ్రఫీ రికార్డ్ చేయాలని అన్నారుపోలింగ్ అయిపోగా నే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని, వేగవంతంగా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియ మించుకోవాలన్నారు. పోల్ అయిన ఓటింగ్ శాతం కచ్చితంగా ప్రతి రెండు గంటల అప్డేట్ చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అవగానే ఎన్నికల ఫలితాలను ఆర్.ఓ, తహసిల్దార్లు, జిల్లా అధికారులకు పంపాలని, అబ్జర్వర్ అనుమతితో ఫలితాలు ప్రకటించాలని అన్నారు.ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు.ఒక్కొక్క మండలం కు ఒక జిల్లా అధికారిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో ఏర్పాట్లు పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారుఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, జడ్.పిసి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి.ఓ వెంకటరెడ్డి, ఆర్.డి.ఓ నవీన్,ట్రైనీ డి.పి.ఓ, నిఖిల,నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారాలు, ర్యాలీలు నిషేధం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వెళ్లే మార్గాల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించరాదని హెచ్చరించారు. ఓటర్లకు ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు, గుర్తు లేదారాజకీయ పార్టీ పేరు ఉండరాదని,కేవలం తెల్ల కాగితంపై వార్డు నెంబర్ మరియు ఓటరు క్రమ సంఖ్య మాత్రమే రాసి ఇవ్వాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్లు, వైర్‌లెస్ సెట్లువంటి ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పూర్తి గా నిషేధమని తెలిపారు. ఎన్నికల భద్రతా దృష్ట్యా మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 15 సాయంత్రం 05:00 గంటల నుండి డిసెంబర్ 18 ఉదయం 10:00 గంటల వరకు పూర్తిగా మూసివేయాలని, మద్యం అక్రమ రవాణా,నిల్వ లేదా వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి గుర్తింపు కార్డులు (ఓటర్ కార్డు,ఆధార్ కార్డు తదితరాలు) మాత్రమే తీసుకురావాలని, ఇంక్, వాటర్ బాటిళ్లు,కత్తులు లేదా భద్రతా సిబ్బందికి అనుమానం కలిగించే ఇతర వస్తువులు అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో స్థానికేతరులు ఉండరాదని, ఓటు హక్కు వినియో గించుకున్న వెంటనే గుమిగూడకుండా తమ నివాసాలకు వెళ్లాలని సూచిం చారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యాక విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలకు అనుమతి లేదని, నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై లీదిది ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయబడతాయని జిల్లా ఎస్పీ డి. జానకి హెచ్చరించారు.ఎన్నికలుప్రశాంతంగా,స్వచ్ఛంగా నిర్వహించేందుకు ప్రజలం దరూ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**ఇటిక్యాల డిసెంబర్15, ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గం లోని ఐజ. వడ్డేపల్లి. రాజోలి మండలాలలోని గ్రామాలలో ఆదివారం రెండవ విడత సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఎన్నికలు నిర్వహించారు. మధ్యాహ్నం అనంతరం ఎన్నికల ఫలితాలను రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. దీంతో బిఆర్ ఎస్‌పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు. వార్డు మెంబర్లు పలు గ్రామాలలో గెలుపొందారు. దీంతో సోమవారం తుమ్మిళ్ల. ముండ్ల దీన్నే. కోయిల్ దీన్నే. పచ్చర్ల. తదితర గ్రామాలలో గెలిచిన సర్పంచ్..వార్డు మెంబర్లు. నాయకుల కలిసి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కలిశారు.వారు గెలిచిన సర్పంచ్. వార్డ్ మెంబర్లను సన్మానించి పార్టీ అభ్య ర్థుల గెలుపుకోసం కృషిచేసిన నాయకులను కార్యకర్తలను అభినందించారు..

## గ్రామ అభివృద్ధికి ప్రజల తరపున ప్రశ్నిస్తా

### కాకర్లపాడు ఉపసర్పంచ్ అంబేద్కర్



సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన లక్ష్మారెడ్డి

**నవాబుపేట, డిసెంబరు15 ప్రభాతవార్త:** గ్రామ ప్రజలు వార్డు మెంబర్లు మాపై నమ్మ కంతో ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామ సర్పంచ్‌కు సహకరిస్తూ గ్రామాభివృద్ధికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలకు ప్రజల తరఫున ప్రశ్నించడానికి ముందుంటానని కాకర్లపాడు గ్రామ సర్పంచ్‌గా బాలయ్య ఉపసర్పంచ్ అభ్యర్థి గా ఎన్నికైన గడ్డమీద అంబేద్కర్ ప్రజలకు హామీ ఇచ్చారు.రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యం, పారిశుద్ధం, వీధి దీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పన, అభివృద్ధిలో భాగమవుతామని తమ వార్డులోని సమస్య లను గుర్తించి, వాటిని గ్రామ పంచాయతీ లో చర్చించి పరిష్కరించేలా చూడటం, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడటం. సర్పంచ్‌తో కలిసి పనిచేస్తూ, గ్రామ అభివృద్ధి ప్రణాళిక (పిడిపి) రూపకల్పనలో పాలుపంచుకోవడం, సమావేశా లకు హాజరవడం,గ్రామ పంచా యతీ కార్యకలాపాల్లో పారదర్శకత ఉండేలా చూడటం, ప్రజలకు జవాబు దారీగా ఉంటానని హామీ ఇచ్చారు. తమ వార్డు లో గ్రామసభలు నిర్వహించి, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని, వాటిని పంచాయతీలో ప్రస్తావించడం సంక్షిప్తంగా చెప్పాలంటే, ఉపసర్పంచ్ హామీ అంటే తమవార్డు ప్రజలకు మంచి పాలన అందించడం, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తానని అన్ని వార్డుల సమస్యలకు తాను ముందుండి ప్రశ్నిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## కేజీబీవీకి సామగ్రి వితరణ



**శ్రీరంగాపూర్, డిసెంబర్15 ప్రభాత వార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రం లోని కేజీవీబీ పాఠశాలకు హైకోర్టు అడ్వకేట్ రాణిశేషాద్రి, బీటెక్ స్టూడెంట్స్ కలిసి లక్ష రూపాయల విలువ గల సామాగ్రి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు చదువు వల్ల కలిగే లాభాలను తనకంటూ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని, ఎంతోమందికి ఆదర్శంగా నిలవాలన్నారు. పాఠశాలకు సామాగ్రిని అందించిన వారికి కేజీబీవీ ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ రాత్రే కీలకం..!

- ◆ మద్యం, డబ్బు పంపిణీకి భారీ ఏర్పాట్లు?
- ◆ రాత్రికి రాత్రే మారనున్న సమీకరణాల..
- ◆ గెలుపోటములపై అత్యంత ప్రభావం చూపే రోజు



**జడ్చర్ల, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలు తుది దశకు చేరుకు న్నాయి.మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఈరోజు రాత్రి కీలకం కానుంది. స్థానిక పోరులో అభ్యర్థితో పాటు, డబ్బు కీలక పాత్ర పోషిస్తుంది. సర్పంచ్ అభ్యర్థులు ఓటుకు రూ.500 నుంచి రూపాయలు వెయ్యి 1500 కూడా పంచు తున్నట్లు తెలుస్తున్నది. వార్డు సభ్యులు కూడా తామేం తక్కువ కాదని నిరూపిం చుకుంటున్నారు. వార్డు సభ్యులకు రూ.200 నుంచి రూ.500 ఇస్తున్నారు. జనరల్, బీసీ స్థానాల్లో మాత్రం రేట్లు పెరిగినట్టు తెలిసింది. గ్రామాల్లో మద్యం డబ్బు పంపిణీ షరా మామూలు అయింది. డబ్బు మద్యం లేకుండా ఎన్నికలు జరగవు అనే స్థాయికి చేరింది అంటే అతిశయోక్తి కాదు. ఎన్నికల ప్రచారం అన్ని రోజులు ఒక ఎత్తు అయితే పోలింగ్కు ముందు 24 గంటలు అంటే ఈరోజు మరొక ఎత్తు. రేపు తెల్లవారు జాము వరకు డబ్బులు మద్యం పంపిణీలు అభ్యర్థులు బిజీబిజీగా ఉంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రతి ఇంటిని తట్టి డబ్బుతో పాటు మద్యం సీసాలను కూడా అందజేస్తు న్నట్లు సమాచారం. పోలింగ్కు ఒక రోజు ముందు అంటే ఈ మంగళవారం అభ్యర్థుల గెలుపు ఓటములను డిసైడ్ చేయడంలో కీలకంగా ఉండనున్నది. ఎందుకంటే ఇదే రోజు పెద్ద ఎత్తున అందరూ అభ్యర్థులు ఓటర్లకు ఎర వేసే పనిలో పడతారు.వారిని బుజ్జగించుకొని, మంచిగా చేసుకుని, మాయ మాటలు చెప్పి అయినా సరే తమ దారిలోకి తెచ్చుకోవడానికి నానా ప్రయ త్నాలు చేస్తుంటారు. ఆఖరికి పోలింగ్ బూత్‌లోకి వెళ్లే ముందు కూడా ఓటరును ప్రసన్నం చేసుకు నేందుకు వెంపర్లాడుతుంటారు. ఏది ఏమైనా స్థానిక ఎన్నికల్లో డబ్బు మద్యం అనేవి కీలకపాత్ర పోషిస్తాయి అనడంలో సందేహం లేదు. ఇదిలా ఉండగా రేపు ఒక్కరోజు ఎన్నిక ముగిసిన అనంతరం గెలిచిన అభ్య ర్థులు సంబరాలు చేసుకున్నాక పల్లెలు ఎప్పటిలాగే ప్రశాంతంగా మారనున్నా యి. ఎలాంటి ప్రచారాలు హంగు ఆర్భాటాలు, ర్యాలీలు ప్రతిజ్ఞలు సమావేశాలు సభలుకు తెరపడనుంది.



# అధైర్య పడొద్దు.. భవిష్యత్ మనదే..

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి
- ఓడిన అభ్యర్థులకు నేనున్నానంటూ భరోసా



**జడ్చర్ల, డిసెంబర్ 15,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపు చివరి అంచు వరకు పోరాడిన గులాబీ సైనికులు అధైర్య పడ వద్దు అని మాజీ మంత్రి,బీఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి సూచించారు. జడ్చర్ల భవిష్యత్తు అంతా మనదేనంటూ కార్య కర్తలకు భరోసానిచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకీ ప్రత్యేక స్థానం, అభి మానం ఉందనడానికి గెలిచిన మన పార్టీ సర్పం చులు, వార్డు సభ్యులే నిదర్శనం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40శాతం పైగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం మాములు విషయం కాదన్నారు. గతంలో ఏ పార్టీ కూడా అధికారంలో లేకుండా ఇన్నీ స్థానాలు స్థానిక సంస్థలఎన్నికల్లో దక్కించుకున్న దాఖలాలు లేవన్నారు.బీఆరెఎస్ అంటే కాంగ్రెస్ నేతలకు నేటికీ భయం గా ఉందన్నారు. రెండు విడుతల్లో చాలా చోట్ల బీఆర్ఎస్ మద్దతు దారులు భారీ మెజార్టీతో గెలుపొందడం పార్టీ సత్తాకు నిదర్శన మన్నారు.జడ్చర్ల నియోజకవర్గ ఫలితాలపై రాష్ట్రవ్యాప్తం గా చర్చకు దారితీసిందన్నారు. తెలంగాణ పరిధిలోని గ్రామ పంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన బలగం ఉందని, ప్రజల ఆదరణ పెద్ద ఎత్తున కలిగి ఉంది, అందుకు నిదర్శనమే ఫలితాలు సాధించగలిగామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులుకార్యకర్తలు నిరాశ నిస్పృ హలకు లోను కావద్దని నేనున్నానంటూ భరోసానిచ్చారు. ఎన్నికలంటే గెలుపోటములు సహజం..కానీఫలితాల నుంచి విశ్లేషణలతో పాఠం నేర్చుకొని.. మళ్లీ కొత్త పోరాటానికి సిద్ధం కావడం యోధుల లక్షణం. అందుకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన.. ఓటమి చెందిన బీఆర్ఎస్ పార్టీఅభ్యర్థులు..పార్టీ కోసం కష్టపడిన నాయ కులు, కార్యకర్తలు, సహకరించిన ప్రజలు ఎవరూ కూడా ఆవేదన చెందొద్దని మనోధైర్యం చెప్పారు.

## కాంగ్రెస్ ఖాతాలో మరో సర్పంచ్

- మిడ్జిల్‌లో 16 చేరిన సంఖ్య



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మిడ్జిల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఖాతాల్లోకి మరో సర్పంచ్ చేరింది. దీంతో మిడ్జిల్ మండలంలో సర్పంచులు సఖ్యం 16కు చేరింది. ఈమేరకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ సమక్షంలో క్యాంప్ కార్యాలయంలో మంగళగడ్డ తండా స్వతంత్ర సర్పంచ్ చంద్ నాయక్, డిప్యూటీ సర్పంచ్ జటావత్ శ్రీను నాయక్ వార్డు సభ్యుడు పుణ్యానాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఇకపై గ్రామాలఅభివృద్ధికి పాటుపడాలని సూచించారు.తన పూర్తి సహ కారంఉంటుందని తెలిపారు. ఆయన వెంకట అల్వార్‌రెడ్డి ఉన్నారు.

# రాష్ట్రంలో 56శాతం..పాలమూరులో 65శాతం

**మొదటి పేజీ తరువాయి భాగం..**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ప్రజలకు చేరుతు న్నందువల్లే కాంగ్రెస్ పార్టీకి ఈ స్థాయి మద్దతు లభించిందని ఆయన స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల్లోనే కాకుండా, తాజాగా జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటర్ల మద్దతు మరింత పెరగడం ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మ కానికి ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చినమద్దతు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ పార్టీపై వారు మోపిన బాధ్యతను కూడా సూచిస్తున్నాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు అండగా నిలిచే పార్టీ అని, మాటలకంటే చేతలతోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న పార్టీగా నిలిచిందని ఆయన అన్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పేదల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్షాలకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన సందేశమని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజలు చూపిన విశ్వాసానికి తగ్గట్టుగా మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిపక్ష సర్పంచులు తన వద్దకు వచ్చినా ఎలాంటి వివక్ష లేకుండా సహకరిస్తామని, అందరినీ కలుపుకొని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

■ ఎంపీడీఓకు తపస్ వినతి



ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

**మక్తల్ టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** మూడవ విడతలో పాల్గొనే ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీ ఓకు వినతి పత్రం అందించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత సిబ్బంది స్వంత గ్రామాలకు వెళ్లే విధంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన రెమ్యూనరేషన్ అందించాలని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ కోరారు. పసి పిల్లలు ఉన్న తల్లులను, అనారోగ్యంతో ఉన్న వారికి అత్యవసరమున్న ఉపాధ్యా యులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో మండల గౌరవ అధ్యక్షులు నర్సింలు, కార్య దర్శులు రవీందర్,రాకేష్, మోహన్‌రావు, సత్యనారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్‌ను మరింత అభివృద్ధి చేస్తా

**మొదటి పేజీ తరువాయి భాగం..**



పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

కార్డులు ఇవ్వడంతో పాటు 250 కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత కరెంటు నివ్వడం జరుగుతుంది. అదే విధంగా గృహలక్ష్మి పథకం కింద 265 మంది లబ్ధిదారులకు 500 కే సిలిండర్ లను అందించడం జరుగుతుందన్నారు. రాయికోడులో 120 కోట్ల నిధులతో 11/33 కెవి సబ్ స్టేషన్ ను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇప్పటికే గ్రామా నికి 20ఇండ్లు మంజూరైన నిర్మాణాలు జరుగుతున్నాయని మరో 100 ఇండ్లు మంజూరు చేయించి పార్టీలకతీతంగా ఇల్లు లేని ప్రతి పేద వాడికి ఇల్లు ఇస్తామని హామి ఇచ్చారు. అలాగే 11 కోట్లతో రాయికోడు నుండి వయా కాట్రపల్లి మీదుగా దండు గ్రామం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయడం జరి గింది. దీంతోపాటు రాయికోడు నుండి సిపూర్ వెళ్లే మార్గంలో కెనాల్ దగ్గర బ్రిడ్జీ నిర్మాణానికి నివేదికలు పంపించడం జరిగిం దని త్వరలోనే మంజూరి వస్తుందన్నారు.ఎన్నికల కోడ్ ముగి సిన వెంటనే రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపిస్తే ఆయా గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిన వారమవుతామన్నారు. మీ అందరి ఆశీర్వాదం వల్ల నేను సర్పంచ్, జడ్పీటీసీ, ఎమ్మెల్యే, మంత్రిగా ఎదిగానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంత ఎదిగినా నేను మీలో ఒక్కడినే అనే విషయం మరచిపోవద్దన్నారు. గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా నా వద్దకే వచ్చి తెలపవచ్చన్నారు. మూడో దశలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన సర్పంచులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల్లో మంత్రి పర్యటనకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిని గెలిపించండి

- అన్ని విధాలా అండగా ఉంటా : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- గంగాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



**జడ్చర్ల,డిసెంబర్15,ప్రభాతవార్త:** గంగాపూర్ కాంగ్రెస్ మద్దతుదారుడిగా సర్పంచ్ బరిలో ఉన్న బండగిరి ప్రసాద్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే జనంపల్లిఅనిరుధ్‌రెడ్డి కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల పురస్కరించుకొని జడ్చర్ల మండలంలోని గంగాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బండగిరి ప్రసాద్ కు మద్దతుగా ప్రచారంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి. పేదల సంక్షేమం సాధ్యమని చెప్పారు. కార్యక్ర మంలో నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బావిని పూడ్చరా..?

◆ పద్మావతి కాలనీలో ప్రమాదకరంగా పాడుబడ్డ బావి ◆ చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు





**జడ్చర్ల, డిసెంబర్ 15, ప్రధాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి కాలనీలో ఓ పాడు బడ్డ బావి ప్రమాదకరంగా మారింది. బావిలో నీటి ఊట పైకి చేరడంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాం దోళన చెందుతున్నారు. పద్మావతి కాలనీలో సుమారు 5 పాఠశాలలోని 2వేల మందికి పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బావిలో నీరు దాదాపుగా నిండిపైకి చేరడంతో అత్యంత ప్రమాదకరంగా మారింది. చాలావరకు పాఠశాల విద్యార్థులు అటువైపుగా టాయిలెట్స్ కి వెళ్తుంటారు. దీంతో ఎప్పుడూ ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందో నని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి బావిని పూడ్చివేయాలని స్థానికు లు డిమాండ్ చేస్తున్నారు.